nirdhesham.com daily digital

# నిర్దేశం

మన దిశా నిర్దేశం

చీఫ్ ఎడిటర్ : యాటకర్ల మల్లేష్ | హైదరాబాద్ | బుధవారం | 13-09-2023

## ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం ట్రెండ్‌గా మారింది



- చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించిన ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్

"ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం ఇప్పుడు కేంద్రం నుంచి రాష్ట్రాల వరకు ట్రెండ్‌గా మారింది. అధికారంలోకి రాని వారిని జైల్లో పెట్టడం నిరంకుశ పాలకుల విధానం.. ప్రజాస్వామ్యంలో దీనికి తావు లేదు. రాజకీయాల్లో ఇలాంటి విషయాలకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. బిజెపి, వారి అవకాశవాద స్నేహితులు గుర్తుంచుకోవాలి. స్వార్థపూరిత బీజేపీ ఎవరికీ రాజకీయ మిత్రుడు కాదంటూ చంద్రబాబును టాగ్ చేస్తూ ట్వీట్ చేశారు అఖిలేష్ యాదవ్. చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించిన ఇండియా కూటమిలోని తొలి నేత అఖిలేష్ యాదవ్.

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిత్వంపై స్పష్టత వచ్చింది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, జిల్లాకు చెందిన మరో సీనియర్ నాయకుడి వ్యాక్యలను బట్టి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డికి టికెట్ దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. వినయ్ రెడ్డి మూడు రోజుల క్రితమే బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరాడు. కాంగ్రెస్‌లో చేరకముందే వినయ్ రెడ్డిపై ఆపార్టీ అధిష్ఠానం నియోజకవర్గంలో సర్వే చేయించింది. పలువురు ఆశావహులలో వినయ్ రెడ్డే బలమైన అభ్యర్థి అని సర్వేలలో తేలింది. ఈ విషయాన్ని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డే ప్రకటించడం గమనార్హం.

# ఆర్మూర్ హస్తం వినయ్ రెడ్డికే!



### సర్వేలలో మొగ్గు వచ్చిందన్న రేవంత్ రెడ్డి

### ఆయనకే టికెట్ వస్తుందని ఇతర ఆశావహులకు స్పష్టం చేసిన సీనియర్ నేత

**నిర్దేశం, హైదరాబాద్:**

వినయ్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ చేయించిన రెండు మూడు సర్వేలలో ఈయనకే మొగ్గు కనిపించిందన్నారు. సర్వేల ఆధారంగానే టికెట్లు కేటాయిస్తామని గతంలో రేవంత్ రెడ్డి ప్రకటించినందున ఆర్మూర్‌లో మొగ్గు వచ్చిన వినయ్‌కి టికెట్ వచ్చే అవకాశం ఉంది. అంతే గాక జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడొకరు ఆర్మూర్ టికెట్ వినయ్‌కు ఇస్తున్నామని ఇతర ఆశావహులకు స్పష్టం చేశారు. వినయ్ రెడ్డి 2014 నుంచి రాజకీయాల్లో ఉన్నారు. మొదట టిఆర్ఎస్ పార్టీలో పనిచేశారు. ఆర్మూర్‌లో 2012లో నిర్వహించిన టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో విభేదాలు వచ్చిన తరువాత టికెట్ కోసం పోరాడారు. టికెట్ రాకపోవడంతో 2018 ఎన్నికల సమయంలో బీజేపీలో చేరి, ఆ పార్టీ తరపున పోటీ చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలో బీజేపీకి ఎప్పుడూ ఐదు వేల ఓట్లు దాటలేదు. వినయ్‌రెడ్డి సొంత ఈమేజ్‌తో 19,500 ఓట్లు సాధించగలిగారు.

**వినయ్‌రెడ్డిపై సానుభూతి..**

వినయ్‌రెడ్డిపై నియోజకవర్గంలో సానుభూతి ఉంది. ఎమ్మెల్యే జివన్ రెడ్డి ఆయనపై పలు కేసులు నమోదు (మిగతా 2లో)

# కాంగ్రెస్‌లో షర్మిల టెన్షన్



- వైఎస్సార్ టీపీ విలీనానికి ప్రయత్నాలు
- బీఆర్ఎస్‌కు అస్త్రం దొరుకుతుందని కాంగ్రెస్ నేతల ఆందోళన

**నిర్దేశం, హైదరాబాద్:**

తెలంగాణలో ఊపుమీదున్న కాంగ్రెస్ పార్టీకి వైఎస్ షర్మిల టెన్షన్ పట్టుకుంది. షర్మిల వైఎస్సార్‌టిపిని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసే ప్రయత్నాలు చేస్తుండడంతో కాంగ్రెస్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ ద్వారా షర్మిల ప్రయత్నం చేస్తున్నారు. టిపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెఎడ్డి ఇదివరకే తన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. షర్మిలను తెలంగాణ కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి అంగీకరించబోమని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలైతే పార్టీ సమావేశంలో కలిసి పాల్గొంటామన్నారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరితే అధికార బిఆర్ఎస్ పార్టీకి అస్త్రం అందించినట్లవుతుందని భావిస్తున్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీతో పాటు మరికొన్ని పార్టీలు మహా కూటమిగా ఏర్పడ్డాయి. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం 15 సీట్లు గెలుచుకుంది. తెలుగుదేశం పార్టీకి ఉన్న ఓటు బ్యాంకు తమకు కలిసి వస్తుందనే ఉద్దేశంతో మహా కూటమి భాగస్వామ్య పార్టీలు భావించాయి. కానీ బిఆర్ఎస్ పార్టీలు చంద్రబాబుని బూచిగా చూయించింది. మహా కూటమికి ఓటు (మిగతా 2లో)




# రాజ్యాధికారం సాధిస్తేనే దళితులకు న్యాయం

- వందల ఎకరాల భూములను బిఆర్ఎస్ ఆక్రమిస్తుంది
- లెదర్ ఇండస్ట్రీ స్టార్ట్ అప్ కంపెనీలు ఏర్పాటు చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

వివరాలు2లో..

# బాల్కొండలో జాబ్ మేళాకు అపూర్వ స్పందన



2 లో

**మన దిశా నిర్దేశం**

తల్లిదండ్రులు తమ సంతాన భవిష్యత్తు బాగుండాలి అని మాత్రమే కోరుకుంటే, ఆ సంతానానికి ఎటువంటి ప్రయోజనం కలగదు. అయితే, తన సంతానాన్ని ప్రేమించే తల్లిదండ్రులు వారి భవిష్యత్తు కాక వారి వ్యక్తిత్వానికి పునాదులు వేస్తే ఆ సంతానానికి యావత్ లోకం ప్రశంసలందిస్తుంది.

– సేకరణ: భగవద్గీత

నిర్దేశం మన దిశా నిర్దేశం
హైదరాబాద్ | బుధవారం | 12-09-2023

# కాంగ్రెస్‌లో షర్మిల టెన్షన్

**(మొదటిపేజీ తరువాయి)** వేస్తే మళ్లీ తెలంగాణలో చంద్రబాబు పెత్తనం వస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఇది ప్రజల్లో బలంగా చొచ్చుకుపోయింది. ఈ ప్రచారం బిఆర్ఎస్ పార్టీకి బాగా లాభించగా, కాంగ్రెస్ పార్టీ నష్టపోయింది. ఈ సారి కూడా షర్మిల చేరికను అస్త్రంగా వాడుకునే అవకాశముందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. నల్గొండ ఎంపీ కోమిటి రెడ్డి వెంకట్ రెడ్డి ఒక్కరే షర్మిల చేరికకు అనుకూలంగా మాట్లాడగా మిగతా వారందరూ బయటపడకున్నా లోలోపల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

షర్మిల తాను తెలంగాణ కోడలినని ప్రస్తుతం చెప్పుకుంటున్నప్పటికీ తెలంగాణ ఉద్యమంలో ఆమె పాత్ర ఏమీలేదు. జగన్ నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమైక్యవాదాన్ని వినిపించిన సమయంలో షర్మిల అందులో సభ్యురాలు. షర్మిల తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హైదరాబాద్‌కు వెళ్ళాలంటే వీసా కావాలి అంటూ 2009లో కర్నూ లు జిల్లాలో ఎన్నికల ప్రచారం చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ రాజశేఖర్ బిడ్డే షర్మిల అని బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసే అవకాశముందంటున్నారు. షర్మిల పార్టీ విలీనం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ అని అంటున్నారు.

వైఎస్సార్ టిపి కాంగ్రెస్‌లో విలీనమైతే షర్మిలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఖమ్మం జిల్లా పాలేరు నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఆ స్థానంపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశలు పెట్టుకున్నారు.

త్వరలో కాం గ్రెస్‌లో చేరనున్న తుమ్మల నాగేశ్వర్ రావు సైతం అదే స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. తుమ్మల నాగేశ్వర్ రావు గతంలో ఆ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహించారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరితే ముగ్గిరు పోటీ పడే అవకాశముంది. ఖమ్మం జిల్లాలో 10 స్థానాల్లో మూడు మాత్రమే జనరల్ కేటగిరీలో ఉన్నాయి. మిగతావన్నీ రిజర్వుడు స్థానాలే. షర్మిలను సర్దుబాటు చేయడం పెద్ద సమస్య కానుంది. పార్టీ విలీనం చేసుకుని ఆంధ్రప్రదేశ్ పార్టీ బాధ్యతలు అప్పగిస్తారని, కర్ణాటకనుంచి రాజ్యసభకు పంపిస్తారని ప్రచారం కూడా ఉంది. జగన్‌కు పోటీ చెల్లెలు షర్మిలను రంగంలోకి దింపినట్లవుతుందని కేంద్ర కమిటీ భావిస్తుందని ప్రచారం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌కు పరిమితం చేస్తే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం చెప్పే అవకాశం లేదు.

# రాజ్యాధికారం సాధిస్తేనే దళితులకు న్యాయం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

**నిర్దేశం, హైదరాబాద్:**

తరతరాలుగా అణిచివేతకు గురైన దళితులకు రాజకీయ అధికారం దక్కితేనే విముక్తి లభిస్తుందని అందుకు ఓటే మన వజ్రాయుధమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మా భూములు మకేనని తెలంగాణ రాష్ట్ర చర్మ పరిశ్రమల (లిడ్ క్యాప్) భూములను రక్షించాలని కోరుతూ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

రాష్ట్రవ్యాప్తంగా లిడ్ క్యాప్ కోసం కేటాయించిన వందల ఎకరాల భూము లను బిఆర్ఎస్ ప్రభుత్వం ఆక్రమించుకుం టుందని ఆరోపించారు. చెప్పుల పరిశ్రమల కోసం ఏర్పాటు చేసిన భూముల్లో లిడ్ క్యాప్ ద్వారా చర్మకారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి, లెదర్ ఇండస్ట్రీ స్టార్ట్ అప్ కంపెనీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే వందల ఎకరాలల్లోదళితులు బతికేలా చేసింది ఈ సందర్భంగా గుర్తుచేశారు.

### కౌలు రైతుల లెక్కలు ఎందుకు తీయడం లేదు?



రాష్ట్రంలో ఆఘమేఘాల మీద ప్రజలందరినీ గందరగోళపరిచి ఒక్కరోజులోనే సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కౌలు రైతుల లెక్కలు ఎందుకు తీయడం లేదని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో రైతు స్వరాజ్య వేదిక అధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణలో కౌలు రైతుల సమస్యలపై బహిరంగ విచారణ సదస్సులో పాల్గొని మాట్లాడారు. రైతు బంధు పేరుతో భూస్వాములకు వేల కోట్లు కట్టబెట్టిన కేసీఆర్ కౌలు రైతులకు మాత్రం అన్యాయం చేశారని అన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని దుస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. కౌలు రైతులు మరణిస్తే ప్రభుత్వం పరిహారం కూడా ఇవ్వడం లేదని అన్నారు.కనీసం పండించిన పంటను కౌలు రైతు పేరుతో ప్రభుత్వం కొనడం లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రైతులందరూ ఏకమై ఓటును అమ్ముకోకుండా నియంత కేసీఆర్ ను గద్దెదించాలని పిలుపునిచ్చారు.

### వడ్డెరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలి

వడ్డెరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించడంలో గత అధిపత్య పాలకులు పూర్తిగా విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన వడ్డెరుల రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.వడ్డెరులు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడ్డారని వడ్డెర కుల అభ్యున్నతికి ఏకైక పరిష్కారం రాజ్యాధికారం ఒక్కటేనన్నారు. చట్టసభల్లో అవకాశాలు కల్పించకుండా వడ్డెరలను సామాజిక ఆర్థిక రాజకీయంగా అధిపతి పాలకులు అణిచివేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అసెంబ్లీలో వడ్డెర సామాజిక వర్గం నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా లేరని గుర్తు చేశారు. వడ్డెరులకు రాజకీయంగా న్యాయం చేసే ఏకైక పార్టీ బీఎస్పీ అన్నారు.

# బాల్కొండలో జాబ్ మేళాకు అపూర్వ స్పందన

- ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ లెటర్‌లు అందజేసిన మంత్రి

**నిర్దేశం, నిజామాబాద్:**



బాల్కొండ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకుల కోసం వేల్పూరు మండలం లక్కోరా ఏఎన్జి ఫంక్షన్ హాల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ నిరుద్యోగ జాబ్ మేళాకు నియోజకవర్గ యువత నుండి విశేష స్పందన లభించింది. ఉద్యోగం కోసం తమ చిన్నారులతో వచ్చి మహిళలు జాబ్ మేళా ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. పలువురు మహిళలు పలు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 70 పైగా కంపెనీలు ఈ జాబ్ మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహించగా పలువురికి అక్కడికక్కడే ఆయా కంపెనీలకు ఎంపికైన అభ్యర్థులకు మంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్‌లు అందజేశారు.

ఈ సందర్భంగా ఆశావహులను ఉద్దేశించి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రసంగించారు.

ఇలాంటి జాబ్ మేళాలు నిరంతరంగా కొనసాగుతాయని, జాబ్ మేళాను యువత పెద్ద ఎత్తున తరలివచ్చి సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికే న్యాక్ ద్వారా 12 వేల మంది యువతకు ఉద్యోగాలు ఇప్పించామన్నారు. కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా.మధు శేఖర్,రైతు నాయకు డు కోటపాటి నర్సింహ నాయుడు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఆర్మూర్ హస్తం

# వినయ్ రెడ్డికే!

**(మొదటిపేజీ తరువాయి)** చేయించాడు. ఆర్థిక మూలాలను కూడా దెబ్బతీశాడు. 2019 పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసినప్పటికీ ఎంపీ అర్వింద్ వినయ్‌ను దూరం పెట్టారు. వినయ్‌కు పోటీగా పైడి రాకేష్ రెడ్డిని పార్టీలోకి తీసుకొచ్చి పొమ్మ నలేక పొగపెట్టారు. దీంతో ఆయన పార్టీని వీడారు. వినయ్ రెడ్డి నియెజకవర్గంలో దేవాలయాలకు, అన్నదానాలకు, ఇతర కార్యక్రమాలకు విరివిగా విరాళాలు ఇచ్చారు. నియోజకవర్గంలో తనపై ఉన్న సానుభూతిని పెంచుకుంటే గట్టి పోటీనిచ్చే అవకాశముంది. వినయ్‌రెడ్డి ప్రజల్లోకి చొచ్చుకుని వెళ్లలేడనే పేరుంది. సోషల్ మీడి యాను, కొంత మంది అనుచరులనే నమ్ముకుని రాజకీయం చేస్తున్నారు. ఇతరులతో టచ్‌లో ఉం డరు. అందరినీ కలుపుకుని వెళ్లలేడు. అందరితో టచ్‌లో ఉండి, కలుపుకొని వెళ్తేనే సక్సెస్ అయ్యే అవకాశముంది.

## 16 నుంచి సిడబ్ల్యూసీ సమావేశాలు

**నిర్దేశం, హైదరాబాద్:** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన సీడబ్ల్యూసీ సమావేశాల షెడ్యూల్‌ను కాంగ్రెస్ అధిష్టానం విడుదల చేసింది. సెప్టెంబర్ 16, 17, 18 తేదీలలో ఈ సమావేశాలు జరగను న్నాయి. ఈ మేరకు ఈ మూడు రోజుల పాటు జరగబోయే కార్యక్ర మాల వివరాలను ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మంగళవారం విడుదల చేశారు. 16వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు తెలంగాణ పీసీసీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చనుంది.

### కవిత

## లిపి

అది ఎన్ని పాటలు
పాడ వలసి ఉండెనో

తన మేని వర్ణాలతో
ప్రకృతికి ఎన్ని మెరుగులు
దిద్దవలసి ఉండెనో

చిట్టి ముక్కుతో
గూళ్ళు అల్లి
గరికే పోచల జీవితాలకు
నిఘంటువులు
రచించ వలసి ఉండెనో

ఆ నాడు చిటారు కొమ్మల
గూటిలోంచి జారి పడిన
పక్షి పిల్లని గూటికి చేర్చలేని
నిస్సహాయత గుర్తుకు వస్తే
కనులు చెలిమలూరుతూ
ఉంటాయి.

ఆ పసి మనసులోని
చిగురు భాషని చదివే
లిపి నాకు తెలియక పోవటమే
అత్యంత విషాదం.

### సాహిత్యం

**గుర్తుకొస్తున్నాయి.**

# చలం ఉత్తరం

-ఘంటా రామిరెడ్డి, ప్రముఖ సాహితీవేత్త, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు



చలం మిత్రుల గురించి ఘట్టమ రాజు రాసిన విషయాలు గత్ణ్ఞపకాలను ముందుకు తెచ్చాయి.


1961 నుండి కొన్ని సంవత్సరాల పాటు నాకు వరవరరావుకు అంపశయ్య నవీన్‌కు చలంతో ఉత్తర ప్రత్యుత్రాలు నడిచాయి. ఆ రోజుల్లో నేను వరవరరావు ఉస్మానియా యూనివర్సిటీ 'ఏ' హాస్టల్‌లో ఉంటూ ఎం.ఏ. విద్యార్థులుగా ఉన్నాము.

నవీన్ అప్పటికింకా వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో బి.ఏ. లో ఉన్నాడు.

1961 లోనే 'చలానికి మిత్రులు రాసిన ఉత్తరాలు' పేర ప్రచురించిన ఒక పుస్తకంలో మా ముగ్గురి ఉత్తరాలు కూడా చేర్చబడ్డాయి.

చలం గారు నాకు రాసిన ఒక ఉత్తరంలో నొబెల్ బహుమతి గ్రహీత ఫ్రెంచ్ రచయిత మీటర్లింక్ రాసిన ఒక నాటకం గురించి ప్రస్తావించారు. ఆ ఉత్తరం అందిన మరునాడు నేను యూనివర్సిటి లైబ్రరీలో వెతకగా మీటర్లింక్ రచనల ఇంగ్లిష్ అనువాదాలు కనపడ్డాయి. వాటి లిస్ట్ తయారు చేసి చలానికి పంపుతూ మీకు వీటిలో చదవాలనిపించే పుస్తకాలుంటే చెప్పండి నేను తీసుకుని పంపిస్తాను అని రాసాను.

వాటిలో బ్లూబర్డ్ మొదలైన నాటకాలున్న సంపుటాన్ని పంపించాలని చలం గారు రాసారు. ఆ పుస్తకాన్ని నాపేరు తీసుకుని తిరువణ్ణామలైలో ఉన్న చలం గారికి రిజిస్టర్డ్ పోస్ట్‌లో పంపాను. వారం తరువాత మీటర్లింక్ పుస్తకాన్ని నాకు తిప్పి పంపుతూ తమ రచన 'సుధ' పుస్తకాన్ని నాకు బహుమతిగా పంపారు.




ఆ పుస్తకం అట్ట తరువాత పేజి మీద స్వదస్తూరితో..

**'రామరెడ్డికి
చలం
5/12/61'**
అని రాసారు.